www.aksharadarbar.com
బుధవారం 31, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :151 | పేజీలు : 04 | వెల : 05

గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ

- ప్రమాణ స్వీకారం
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

04

దుమారం

అక్కలను నమ్మొద్దు ఇక్కడ ముంచి అక్కడ తేలుతరు

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి వంగ్యాస్త్రాలు

- రేవంత్ వ్యాఖ్యలపై సభలో మాటల తూటాలు
- ముఖ్యమంత్రి సీటు సొంతం కాదంటూ సబితా కంటతడి
- మహిళలకు కనీస గౌరవం లేదని ఆవేదన
- హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు

02

అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని ఉద్దేశించి బుధవారం శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. మరోవైపు రేవంత్ రెడ్డి టార్గెట్‌గా కేటీఆర్‌తో సహా ఆపార్టీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... పదేళ్లపాటు కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించి, పార్టీ మారిన చరిత్ర సబితా ఇంద్రారెడ్డిదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో తనను కాంగ్రెస్‌లోకి రావాలని సబితా చెప్పారని, మల్కాజ్‌గిరి నుంచి బరిలో దిగితే మద్దతు ప్రకటిస్తానని చెప్పి, తీరా బీఆర్ఎస్‌లోకి జంప్ అయ్యారని రేవంత్ విమర్శలు గుప్పించారు. రేవంత్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సబితా తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి సీటు రేవంత్ రెడ్డి సొంతం కాదని.. నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన పదవి అనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. ఈక్రమంలోనే డిప్యూటీ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లు కాంగ్రెస్‌లో మంత్రి పదవి అనుభవించి, పార్టీ మారిన వారు ఏముఖం పెట్టుకుని మాట్లాడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. ఈనేపథ్యంలో సభలో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం ఏర్పడింది.

- అక్షరదర్బార్, హైదరాబాద్

ఇది తెలంగాణ

ఆడబిడ్డలకు జరిగిన అవమానం

- సీఎం కండకావరంతో మా ఎమ్మెల్యేలను అవమానించారు
- మహిళా శాసనసభ్యులపై అకారణంగా నోరు పారేసుకున్నారు
- అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందన్నారని విమర్శించారు
- నీలా పార్టీలు మారి మావాళ్లు పదవులు తెచ్చుకోలేదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

- మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు... రెస్పాండ్ కావద్దు.
- వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

03

యూపీఎస్సీ చైర్ పర్సన్ గా

ప్రీతి సుదాన్

- ఏపీ కేడర్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కు కీలక పదవి

02

చైన్ స్నాచింగ్స్ కలకలం

- ఒకే రోజు రాత్రి రెండు ఘటనలు
- అనుమానిత వ్యక్తి ఫొటో విడుదల

వరంగల్లో ఒకే రోజు రాత్రి వేరువేరుగా జరిగిన రెండు చైన్ స్నాచింగ్ ఘటనలు కలకలం సృష్టించాయి. మంగళవారం రాత్రి 7:30 గంటల సమయంలో వరంగల్ కొత్తవాడలో ఒక మహిళ మెడలోని బంగారం గొలుసు లాక్కెళ్లిన దుండగులు అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో వరంగల్ చౌరస్తా సమీపంలోని మేదరి వాడలో మరో మహిళా మెడలోని బంగారం గొలుసును లాక్కెళ్ళారు. ఇద్దరు యువకులు తెల్ల కలర్ యాక్టివా బండిపై వచ్చి ఈ రెండు చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఒకరి ఫొటోను మట్టేవాడ పోలీసులు బుధవారం సాయంత్రం విడుదల చేశారు. – అక్షర దర్బార్, వరంగల్



అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక



దుమారం..

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి వంగ్యాస్త్రాలు

- అక్కలను నమ్మొద్దు ఇక్కడ ముంచి అక్కడ తేలుతరు
- రేవంత్ వ్యాఖ్యలపై సభలో మాటల తూటాలు
- ముఖ్యమంత్రి సీటు సొంతం కాదంటూ సబిత కంటతడి
- మహిళలకు కనీస గౌరవం లేదని ఆవేదన
- హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు

అక్షర దర్బార్, హైదరాబాద్:

అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని ఉద్దేశించి బుధవారం శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపారు. మరోవైపు రేవంత్ రెడ్డి టార్గెట్‌గా కేటీఆర్‌తో సహా ఆపార్టీ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ... పదేళ్లపాటు కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించి, పార్టీ మారిన చరిత్ర సబితా ఇంద్రారెడ్డి దంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో తనను కాంగ్రెస్‌లోకి రావాలని సబితా చెప్పారని, మల్కాజ్‌గిరి నుంచి బరిలో దిగితే మద్దతు ప్రకటిస్తానని చెప్పి, తీరా బీఆర్ఎస్‌లోకి జంప్ అయ్యారని రేవంత్ విమర్శలు గుప్పించారు. రేవంత్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సబితా తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి సీటు రేవంత్ రెడ్డి సొంతం కాదని.. నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన పదవి అనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. ఈక్రమంలోనే డిప్యూటీ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లు కాంగ్రెస్‌లో మంత్రి పదవి అనుభవించి, పార్టీ మారిన వారు ఏముఖం పెట్టుకుని మాట్లాడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. ఈనేపథ్యంలో సభలో ఒక్కసారిగా గందరగోళ వాతావరణం ఏర్పడింది.

సీఎం క్షమాపణ చెప్పాల్సిందే..

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆపార్టీ ఎమ్మెల్యేలు తీవ్రంగా ఖండించారు. స్పీకర్ పోడియంలోకి దూసుకెళ్లి ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. సీఎం ఏ పార్టీలో నుంచి వచ్చారు..? ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి మారారు.? వీటిన్నింటిపై తప్పకుండా చర్చ పెడుతాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటి మీద వాలితే కాల్చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నారు. మరి ఎంత మంది ఉన్నారు.. ఎంత మందిని కాల్చేస్తారు. ఎందుకు చేర్చుకున్నారు..? ఇప్పుడేమో సీఎం ఎంజాయ్ చేస్తున్నారు అని సబితా ఇంద్రారెడ్డి నిప్పులు చెరిగారు.

అసలేం జరిగింది..

అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధం కంటిన్యూ అవుతూనే ఉంది. బుధవారం సభ ప్రారంభం కాగానే.. ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. అది కాస్త ఎక్కడెక్కడికో పోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా అరగంటపాటు శాసనసభ సమావేశాలు జరగడం గమనార్హం. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ప్రతిపక్ష హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ వదిలి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు' అని సీఎం, డిప్యూటీ సీఎంలు విమర్శల వర్షం కురిపించారు.

సబితా ఇంద్రారెడ్డి కంటతడి

శాసనసభ వేదికగా మహిళలను సీఎం రేవంత్ రెడ్డి అవమానించారని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అసెంబ్లీ నుంచి రేవంత్ రెడ్డి దొంగలా పారిపోయారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క మాటలు బాధాకరమన్నారు. మా కర్మకాలి అసెంబ్లీకి వచ్చామంటూ సబితా ఇంద్రారెడ్డి కంటతడి పెట్టుకున్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. మేము పార్టీ మారామని అనే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని.. తాము పార్టీ మారలేదని.. పార్టీ నుంచి మెడపట్టి బయటకు గెంటేశారని ఆరోపించారు. తమ కుటుంబానికి ఓ చరిత్ర ఉందన్నారు. తనను దివంగత నేత వైఎస్ రాజకీయాల్లోకి తీసుకువచ్చారని.. ప్రస్తుతం సభలో మహిళలను కనీసం మాట్లాడనీయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.

ఇది తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానం

- సీఎం కండకావరంతో మా ఎమ్మెల్యేలను అవమానించారు
- మహిళా శాసనసభ్యులపై అకారణంగా నోరు పారేసుకున్నారు
- అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందన్నారని విమర్శించారు
- నీలా పార్టీలు మారి మావాళ్లు పదవులు తెచ్చుకోలేదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అక్షర దర్బార్, హైదరాబాద్: అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యులపై అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారని మండిపడ్డారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి చాలా నికృష్టంగా మాట్లాడారన్నారు. ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు మాత్రమే జరిగింది కాదని... తెలంగాణ ఆడబిడ్డలందరికీ జరిగిన అవమానమన్నారు. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమన్నారు. ఈ ముఖ్యమంత్రి అన్-ఫిట్ ముఖ్యమంత్రి అన్నారు. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. తమ ఇద్దరు మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలన్నారు. ప్రజల దీవెనలు... కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చారన్నారు. నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారని ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు. ఇప్పటికైనా సీఎం సిగ్గు తెచ్చుకొని... బుద్ధి తెచ్చుకొని బేషరతుగా తమ మహిళా సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ మొహం పెట్టుకుని వచ్చావని వారిని ఉద్దేశించి ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమన్నారు. అసెంబ్లీలో ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమే అన్నారు.

యూపీఎస్సీ చైర్ పర్సన్ గా ప్రీతి సుదాన్

- ఏపీ కేడర్ కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కు కీలక పదవి

అక్షరదర్బార్, ఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్‌పర్సన్‌గా కేంద్ర ఆరోగ్యశాఖ మాజీ కార్యదర్శి ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. రేపు (గురువారం) యూపీఎస్సీ చైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టనున్నారు. వ్యక్తిగత కారణాలతో యూపీఎస్సీ చైర్మన్ పదవికి మనోజ్ సోనీ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ప్రీతి సుదాన్ చైర్‌పర్సన్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రీతి సుదాన్ 1983 బ్యాచ్ ఏపీ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్. ఈమె ఇంతకు ముందు యూపీఎస్సీ సభ్యురాలిగా ఉండేవారు. 2022 నవంబర్ 29న సుదాన్ యూపీఎస్సీలో సభ్యురాలిగా చేరారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి ఎకనామిక్స్‌తోపాటు సోషల్ పాలసీ, ప్లానింగ్ లో డిగ్రీ పొందారు. అలాగే.. వాషింగ్టన్ లో పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్‌లో శిక్షణ తీసుకున్నారు.

కవితకు డబుల్ షాక్

- లిక్కర్ స్కాం కేసులో ఆగస్టు 9 వరకు కస్టడీ పొడిగింపు
- మనీ లాండరింగ్ కేసులో 13 వరకు రిమాండ్

అక్షరదర్బార్, ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు డబుల్ షాక్ తగిలింది. కోర్టులో మరోసారి నిరాశే ఎదురైంది. మద్యం కుంభకోణం కేసులో ఆగస్టు 9 వరకు జ్యుడీషియల్ కస్టడీ, ఈడీ నమోదుచేసిన మనీ లాండరింగ్ కేసులో ఆగస్టు 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో భాగంగా కవిత తీహార్ జైల్లోనే ఉన్నారు. ఈడీ కేసులో నేటితో జ్యుడీషియల్ రిమాండ్ గడవు ముగియడంతో అధికారులు వర్చువల్‌గా ఆమెను న్యాయస్థానంలో హాజరుపర్చారు. కేసు విచారణ కీలక దశలో ఉన్నదని, ఈ సమయంలో కవిత కస్టడీని పొడిగించాలని ఈడీ తరుపు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. దర్యాప్తు సంస్థ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవితకు మరో 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించింది. ఆగస్టు 9 వరకు కస్టడీ పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే ఇదే కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు కూడా కస్టడీని పొడిగించింది. తదుపరి విచారణను ఆగస్టు 9కి వాయిదా వేసింది. మరోవైపు ఈడీ కేసులో ఎమ్మెల్సీ కవితకు షాక్ తగిలింది. ఈడీ కేసులో ఆమె జ్యుడిషియల్ కస్టడీని ఆగస్టు 13వరకు పొడిగించింది. కోర్టు తీర్పుపై బీఆర్ఎస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.



జలపతిరావు దంపతులను సన్మానిస్తున్న శ్రీనివాస్

నిస్వార్థ సేవలతోనే సమాజంలో మంచి గుర్తింపు

అస్పెక్ట్ సైట్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కుడాలి శ్రీనివాస్

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నప్పుడు నిస్వార్థంతో ప్రజలకు సేవ చేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అస్పెక్ట్ సైట్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కుడాలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం శ్రీగిరి జలపతిరావు పదవీ విరమణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కుడాలి శ్రీనివాస్ హాజరై జలపతిరావు దంపతులను సత్కరించి, మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, పనిచేసినంత కాలం ప్రజాసేవలో ఉంటేనే జన్మకు సార్థకత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

చెన్నూరి లక్ష్మణ్ దంపతులను సన్మినిస్తున్న అధికారులు

పదవీ విరమణ చేసిన గ్యాంగ్ మెన్ కు సన్మానం

అక్షర దర్బార్, మహాదేవపూర్: పంచాయతీరాజ్ శాఖలో గ్యాంగ్ మెన్ గా విధులు నిర్వహించి, బుధవారం పదవీ విరమణ పొందిన చెన్నూరి లక్ష్మణ్ ను అధికారులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈలు దిలీప్ కుమార్, శేషగిరిరావు, సాయిలు, ఏఈ రవీందర్ రెడ్డి, రిటైర్డ్ ఏఈ అశోక్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావు, ఆన్కారి ప్రకాష్, కడార్ల శంకర్ పాల్గొన్నారు.

రైతు బీమాను సద్వినియోగం చేసుకోండి : ఏఈవో

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని రైతులు రైతు బీమాను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ధర్మేంద్ర కోరారు. రైతులు బీమా వివరాల కోసం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వివరాలు కనుక్కోవచ్చని, అలాగే రైతు బీమా లేని వారి పేర్లు ప్రకటించామని ఆగస్టు 4వరకు రైతు బీమా దరఖాస్తుకు చివరి తేదీ అని, వెంటనే రైతులందరూ అప్లై చేసుకోవాలని కోరారు.

కలెక్టర్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

- మీటింగులో ఉన్నాను.. డబ్బులు పంపించాలంటూ సందేశం
- అప్రమత్తమైన కలెక్టర్..
- పోలీసులకు ఫిర్యాదు, కేసు నమోదు
- మోసపూరిత మెసేజ్‌లను నమ్మొద్దు
- వెంటనే బ్లాక్ చేయండి

: కలెక్టర్ సత్య శారద

అక్షర దర్బార్, వరంగల్: వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతా సృష్టించి, పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు యత్నిస్తున్నారు. కలెక్టర్ మీటింగులో ఉన్నానని, అర్జెంట్ డబ్బులు కావాలంటూ +94784977145 శ్రీలంక నంబర్ నుంచి సందేశం పంపించి డబ్బులు ఫోన్‌పే చేసి, స్క్రీన్ షాట్ షేర్ చేయాలని కోరాడు. ఇలాగే పలువురికి మేసేజ్‌లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ సత్య శారదా తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగినా ఇవ్వొద్దని, అది మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి

తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి

తహసీల్దార్ కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అక్షర దర్బార్, నల్లబెల్లి: సీజనల్ వ్యాధులను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి కోరారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతూ తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈర్ల పైడి మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముందని, వైద్య అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఉపాధి కార్మికులకు రావాల్సిన కూలీ డబ్బులను అధికారులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు భూమా అశోక్, బాల కొమురు, శివరాత్రి కుమారస్వామి, గొర్రె మొగిలి, మహేందర్, గట్టు మొగిలి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసలు కావొద్దు

- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్
- ధర్మారంలో కార్డన్ సెర్చ్

అక్షర దర్బార్, పరకాల : యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పధార్థాలకు బానిసలు కావొద్దని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నడికూడ మండలం ధర్మారం గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 28 బైకులు, మూడు ఆటోలను గుర్తించి యజమానులకు రూ.13,100 జరిమానా విధించారు. రెండు బెల్ట్ షాపుల్లో రూ.4950 విలువైన మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు. కార్యక్రమంలో పరకాల, ఆత్మకూరు, శాయంపేట సీఐలు కాంత్ కుమార్, సంతోష్ కుమార్, రంజిత్ కుమార్, పరకాల సబ్ డివిజన్ ఎస్సైలు, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

పలిమెల ఎస్సై తమాషారెడ్డి

అక్షర దర్బార్,మహాదేవపూర్ : కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టులు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతున్నారని, వెంటనే వారు జన జీవన స్రవంతిలో కలిసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పలిమేల ఎస్ఐ తమాషారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సర్వాయిపేట గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోకి ఎవరైనా అనుమానితులు వచ్చినా, కొత్త వ్యక్తులు వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, ఎవరైనా చేస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లడుతున్న ఎస్సై తమాషారెడ్డి

గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

మల్లారంలో పారిశుధ్య పనులు

అక్షర దర్బార్, మల్హార్ : మండలంలోని మల్లారం గ్రామంలో ఎంపీడీవో శ్యాంసుందర్ ఆదేశాల మేరకు బుధవారం ఒకటో వార్డు, 2వ వార్డుల్లో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నీటిని వేడి చేసి తాగాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్, కారోబార్ శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి

అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రాయిపల్లి పెద్ద సోమయ్య (64) గత మూడు రోజుల క్రితం తాటికల్లు కోసం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్న క్రమంలో మంగళవారం రాత్రి మృతి చెందారు. మృతుడి కుమారుడు రాయిపల్లి యాకయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఏసీపీ కిషోర్ కుమార్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలి

- అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలి
- హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

అక్షర దర్బార్, పరకాల : పరకాలలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మాణంలో ఉన్న పరకాల ఆసుపత్రిని ఆమె సందర్శించారు. ఆసుపత్రి మ్యాపును పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రిని త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆసుపత్రి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్

ఈ సేవా కేంద్రంలో తనిఖీలు

పరకాల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఈ సేవా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రిజిస్టర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంతమంది దరఖాస్తుదారులు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం దరఖాస్తులు సరి చేయాల్సి ఉంటుందని అన్నారు.

నడికూడలో మొక్కలు నాటిన కలెక్టర్

వన మహోత్సవంలో భాగంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్య మొక్కలను నాటారు. మొక్కల సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం కంఠాత్మకూర్ గ్రామంలో అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, ఈఈ ప్రసాద్, ఎంపీడీవో ఆంజనేయులు, తహసిల్దార్ గుండాల నాగరాజు,ఆర్ఐ హేమ నాయక్, శంకర్ పాల్గొన్నారు.

గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ

- ప్రమాణ స్వీకారం
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం నాల్గవ గవర్నర్గా జిష్ణు దేవ్ వర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు రాజ్ భవన్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే కొత్త గవర్నర్ తో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ వేడుకకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల బృందం, సీఎస్ శాంతి కుమారి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా అధికార, విపక్ష నాయకులు హాజరయ్యారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ, త్రిపుర రెండో డిప్యూటీ సీఎంగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ గతంలో సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భారతీయ జనతా పార్టీలో చేరారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా రావడం విశేషం.

కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

ఇంకెన్నాళ్లీ నిరీక్షణ

- ఇండ్ల స్థలాలపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

అక్షర దర్బార్, హనుమకొండ: పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రశ్నించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి తరలి వచ్చిన పేదలను ఉద్దేశించి తక్కళ్లపల్లి మాట్లాడారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద ప్రజలకు పక్కా ఇండ్ల నిర్మాణంకు నిధులను కేటాయించి తనవంతు బాధ్యతగా నెరవేర్చాలని, కానీ కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులపై ఉన్న ప్రేమ కేంద్ర ప్రభుత్వానికి పేదల సంక్షేమంపై లేదన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్ అశోక్ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, ఏశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీతో సేవలందించాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా
- ఇంతేజార్ గంజ్ పీఎస్ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న సీపీ ఝా

అక్షరదర్బార్, వరంగల్: పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ను సీపీ బుధవారం తనిఖీ చేశారు. ఇన్స్పెక్టర్ శివకుమార్ పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్ లో తీవ్రమైన నేరాల ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతుల రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని, కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు స్వాంతన చేకూర్చాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్పెక్టర్ శివకుమార్‌తోపాటు ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ముచ్చర్లలో ఫోర్త్ సిటీ..

- అద్భుత నగరంగా తీర్చిదిద్దుతాం
- రేపు స్కిల్ వర్సిటీకి శంకుస్థాపన : సీఎం రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లాలోని ముచ్చర్ల ప్రాంతాన్ని ఫోర్త్ సిటీగా తీర్చిదిద్దబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తర్వాత ముచ్చర్లలో ఫోర్త్ సిటీని నెలకొల్పుతున్నామని అన్నారు. ప్రపంచంలో ఎవరైనా పెట్టుబడులు పెట్టాలంటే అక్కడికి రావాల్సిందేనని, వైద్యం, ఆటలు, చదువు కోసం.. తెలంగాణలో 4వ సిటీని సృష్టించబోతున్నామని సీఎం తెలిపారు. ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రేపు ముచ్చర్లలో యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రకటించారు. గోల్ఫ్ కోర్టును, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని స్పష్టంచేశారు. యువకులకు సరైన క్రీడా నైపుణ్యం లేకపోవడం వల్ల గేమ్స్ స్పోర్ట్స్ లో రాణించలేకపోతున్నారని, చాలామంది యువకులు డ్రగ్స్ కు అడిక్ట్ అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడల్లో మన సత్తా చాటేలా స్పోర్ట్స్ యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో నిర్మిస్తామని అన్నారు. బీసీసీఐతో మాట్లాడి అక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టేడియం నిర్మించనున్నామని చెప్పారు. ముచ్చర్ల వరకు మెట్రోను, ఎంఎంటీఎస్ సేవలను విస్తరిస్తామని తెలిపారు. జీనోమ్ వ్యాలీలో ఉన్న ఫార్మా రిలేటెడ్ ఇండస్ట్రీస్ లాంటి వాటిని నాలుగువేల ఎకరాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో టూరిజం హబ్ క్రియేట్ చేస్తామని అన్నారు. ఇందుకోసం భూసేకరణ చేస్తుంటే కేటీఆర్ విషం చిమ్మడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.

బతుకమ్మ చీరల్లో కమీషన్లు..

బతుకమ్మ చీరల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్లు కొట్టేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. పథకం ప్రారంభించిన రోజు ఆ చీరలను సిరిసిల్ల నేతన్నలతో వేయించలేదన్నారు. సూరత్ వెళ్లి అక్కడి నుంచి చీరలు తెచ్చి కొలత తక్కువ చేసి దండికొట్టి పంపిణీ చేశారని ఆరోపించారు. ఆ చీరలను ఆడబిడ్డలు తిరస్కరించాలని గుర్తు చేశారు. వాటిని దాహనం చేశారని అన్నారు. నేత కార్మికులకు రూ. 270 కోట్ల బకాయిలు పెడితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెల్లించామని సీఎం తెలిపారు.